# తావలచింది రంభే!

-నారాయణ.డి.వి.వి.ఎస్

వివాహాలు దైవనిర్ణయాలు!

ఈ మాట వినగానే అంత ఎత్తున ఎగిరేవాడు దక్షిణామూర్తి. అలా అని అతనేమీ నాస్తికుడు కాడట. "నాకు ఎలాంటి అమ్మాయి కావాలో నేను నిర్ణయించుకోగలను. మధ్యలో ఈదేవుని జోక్యం అవసరమా?" అని విసుక్కునేవాడు.

చదువులో ఉన్నంతకాలం అందమైన అమ్మాయిలను ఓరగా చూసేవాడు. కళ్లతో అందాల్ని జుర్రేసేవాడు. తర్వాత కొంతమందిని మనసులో ప్రేమించేసేవాడు.

కానీ తన ప్రేమని ధైర్యంగా చెప్పలేక రాత్రివేళ తన కలలలో వాళ్లని రాణుల్ని చేసేసేవాడు.

ఆ కలల ప్రపంచంలో వాళ్లతో హాయిగా తిరిగేవాడు.

ఏవమాటకావమాటే చెప్పాలి దక్షిణామూర్తి చక్కని అందగాడే.

పచ్చని శరీరం. స్ఫురద్రూపం. అమ్మాయిల్ని ఇట్టే ఆకర్షించే వర్చస్సు.

అతని సమ్మోహన రూపానికి ముగ్ధులై ఆడపిల్లలు అతనికి దగ్గరవ్వాలని చాలామంది ప్రయత్నించారు. కానీ తన అందం మీద నమ్మకమో, అది తెచ్చి పెట్టన పొగరుమోతుతనమో కనిపించే ఆడపిల్లల్ని 'ముక్కు బాగాలేదు' అనో 'పెదవులు మోటుగా ఉన్నాయి' అనో 'కళ్లల్లో ఆకర్షణలేదు' అనో కామెంట్ చేసేవాడు.

ఆ మాటలు అలా అలా కాలేజ్‌లో ప్రాకిప్రాకి అమ్మాయిలు అతనిని పట్టించుకోవడం మానేశారు. అందువల్ల కళాశాల జీవితం అతనికి కలల జీవితంగా మిగిలింది.

చదువుకాలం గిర్రున తిరిగి ఉద్యోగపర్వంలోకి పరిగెత్తింది.

ఎల్ఐసిలో మంచి ఉద్యోగానికి తండ్రి అర్హత వారసుడ్ని చేసింది.

పెళ్లి సంబంధాల వేట మొదలయింది తర్వాత.

"అబ్బే...అమ్మాయి నల్లగా ఉంది. ప్చ్...!"

"అబ్బబ్బా.. సిలెండర్‌లా ఉన్న అమ్మాయిని ఎలా చేసుకోను?"

"అమ్మాయి బాగానే ఉంది. కానీ కనీసం డిగ్రీ ఉంటే బాగుండేది"

ఇలా ఏదో ఒక వంకతో సంబంధాల్ని వదిలిపెట్టి సెంచరీకి దగ్గరయ్యాడు దక్షిణామూర్తి. అందం, ఎంచక్కని ఉద్యోగం ఉన్నప్పటికీ కూడా ముదిరిన బెండకాయల లిస్టులోకి వచ్చేశాడు.

అతని చెల్లెల్లిద్దరూ కూడా పోటీలు పడి తమకు తెలిసిన కుటుంబాలలోని చక్కని చుక్కల్ని ఏరి తెచ్చి చూపిస్తే ఒక్కళ్ళూ నచ్చలేదతనికి.

"పోన్లేరా అన్నాయ్. అయిన ఆలస్యం ఎలాగూ అయింది. ఇంకొన్నాళ్ళు ఆగు. మా అమ్మాయినే చేసుకుందువుగాని" అని పరిహాసాలు మొదలుపెట్టారు.

"ఆలస్యం అయినా మీకంటే అందగత్తెనే చేసుకుంటాను చూడండి" అనే తమ్ముణ్ణి చూసి పగలబడి నవ్వేసి అయితే "మాకు ఆడపడుచుల కట్నం వచ్చినట్టే" అని వెళ్లిపోయేవారు. ఈమధ్యనే వాళ్ళ మాటలకి లోపల్లోపల బాధపడడం మొదలుపెట్టాడు దక్షిణామూర్తి.

చివరికి అతని ఆఫీసర్‌గారు చెప్పిన ఓ సంబంధం చూడడానికి వెళ్లారు దక్షిణామూర్తి బృందం.

పెళ్లికూతుర్ని చూశాకా అందరూ ఒక ముగింపుకి వచ్చేశారు.

"ఏ లక్షణాలను మనవాడు ఛీదరించుకుంటాడో అవే లక్షణాలతో పోతపోసినట్లుందా అమ్మాయి"

అందరి ఆలోచనల్ని పరిపరివిధాల పోతూంటే దక్షిణామూర్తి మాత్రం మౌనంగా ఉండిపోయాడు.

పేర్లు ఇద్దరివీ బాగానే అతికాయి.

ఆ అమ్మాయి పేరు ఉత్తర!

ఎందులోనూ ఇద్దరికీ పోలిక లేదు. ఉత్తరం! దక్షిణం!

★ ★ ★

ఆ రాత్రి మౌనంగా గడిచిపోయింది. దక్షిణామూర్తి సమాధానం అందరికీ ముందే తెలుసుగా.

అయితే మర్నాడు ఆ ఇంట్లో అందరూ నెత్తి మీద పిడుగు పడినంతగా అదిరిపడ్డారు.

దక్షిణామూర్తి చెప్పిన మాట విని స్థాణువులయ్యారంతా.

వెర్రిచూపులు చూస్తున్నారు.

"ఉత్తరని నేను చేసుకుంటాను"

అది కలో....నిజమో...వైష్ణవమాయో...ఎవరికీ అర్థంకాలేదు.

★ ★ ★

"ఎలా ఒప్పుకున్నాడే ఈ పెళ్లికి?"

ఆ ఇంట్లో అందరి ప్రశ్న ఇదే! జవాబుని మాత్రం ఊహించుకుంటున్నారు ఎవరికి తోచినట్లు వాళ్ళు.

దక్షిణామూర్తిని ఆ ప్రశ్న ఎవరూ అడగకకాదు. దానికి అతను చెప్తున్న సమాధానం.

"మౌనం"

"అందం కొరుక్కుని తినం గదరా అని ఇన్నాళ్ళూ నేను చెప్పినమాట ఇప్పటికి వాడి చెవికెక్కినట్టుంది" అంది అతని తల్లి.

"తన ఆఫీసర్ తెచ్చిన సంబంధం కదా! ఏదోలా ఒప్పించి ఉంటాడు" అన్నాడు తండ్రి.

"మనం మధ్యతరగతి సంబంధాలు తెచ్చాం. ఈ సంబంధం కోటీశ్వరుడి కూతురు కదా" అన్నారు బావలు.

అందరూ అవునన్నట్టు తలలాడించారు.

"వాడు తాళికట్టేది డబ్బుకి. ఇన్నాళ్ళు వాడి మనసు మనకర్థంకాలేదు" అన్నారు చెల్లెళ్ళు.

ముగింపుగా అందరూ ఒక్కటే అనుకున్నారు.

"పాపం ఉత్తర!"

★ ★ ★

దక్షిణామూర్తి పెళ్లి జరిగిపోయింది.

పెళ్లికి వచ్చిన ప్రతి ఒక్కరినోట ఒకటే చర్చ.

"కుర్రాడు చాలా బాగున్నాడు. ఈ అమ్మాయి ఎలా నచ్చిందో. డబ్బు పాపిష్టిదంటారు అందుకే. నక్కతోక తొక్కాడు. కోటీశ్వరుడయ్యాడు"

"తావలచింది రంభే! ప్రేమించింది డబ్బునైన ప్పుడు పిల్ల రంభేకాదు ఊర్వశి, తిలోత్తమ"

"మ్యారేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవన్ కదా!"

తమ సంబంధాన్ని కాదన్న వాళ్లందరూ "బాగా అయింది. ఇతన్ని తన డబ్బుతో ఒక ఆట ఆడిస్తుంది ఆ అమ్మాయి" అనుకున్నారు.

ముగింపుగా అందరూ అనుకున్నదొకటే.



"పాపం దక్షిణామూర్తి!"

* * *

ఉత్తర కాపురానికొచ్చింది.

"మమ్మల్ని కాకిముక్కుకు దొండపండు అని వెటకారం చేశాడుగా మీ అన్న. ఇప్పుడెలా జరిగిందో చూశావుగా!" అన్నాడు ఇంటల్లుడు.

"మీరు అందంగా లేనని ఒప్పుకున్నారుగా" నవ్వింది మరదలు.

"అందమైన అమ్మాయి భార్యకావాలని కోరుకోవడం తప్పేంకాదోయ్"

"మరి నేనూ అలా కోరుకోవడం తప్పా!"


"పెళ్లయిన నాల్గుగైదు ఏళ్లకి నేను అందంగా లేనని బాధపడడమెందుకులే!"

"మీరు అందంగా లేకపోయినా మీది మంచిమనసు. ఉమ్మడి కుటుంబంలో ఇంత బాగా కలిసే అల్లుడెవరుట ఈరోజుల్లో. మీరు, మీ తోడల్లుడు తప్ప. మీరే నా బంగారం" అంది.



## అందాలవిందు

ఒక భాషా చిత్రం మరో భాషలోకి డబ్బింగ్ అయి విజయం సాధించడం మామూలే. హిందీలో హిట్ అయిన హవాస్‌ని తెలుగులో 'పులకింత'గా తెరకెక్కించారు. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ అన్నీ పూర్తయ్యాయి. ఆర్‌పి.పట్నాయక్, చంద్రసిద్ధార్థ ఈ చిత్రం ఆడియోని ఈమధ్యే విడుదలచేశారు. ప్రముఖ నటి ఈ చిత్ర కథానాయిక మేఘనా నాయుడు ఈ ఫంక్షన్‌లో ప్రముఖంగా పాల్గొంది. తెలుగులో మరిన్ని చిత్రాల్లో నటించడానికి ఆమె సుముఖత వ్యక్తం చేసింది.




ఆ మాటల్ని విన్న దక్షిణామూర్తి నవ్వుకుని అనుకున్నాడు "నా భార్య విషయంలో కూడా అలా ఎందుకనుకోరు" అని.

* * *

ఉత్తర కాపురానికొచ్చి నెలయింది.

"అమ్మాయి చాలా బాగా కలిసిపోయిందండి" అంది ఆమె అత్తగారు తన భర్తతో.

"అవునే! డబ్బున్నవాళ్ళకుండే అవలక్షణాలు ఏవీ లేవు. చాలా వినయవంతురాలు" అన్నాడాయన.

"పెళ్లిలో భారీగా పెట్టారు. ఇప్పటికీ పెట్టే గుణమే" అంది ఆడపడుచు.

"అవును పై నుండి వచ్చినా ఆ అమ్మాయే నయం మన పిసినారికంటే"

కిటికీ ప్రక్క నుంచి ఆ మాటల్ని విన్న ఉత్తర నవ్వుకుని అనుకుంది "ఇంట్లోని మనిషి మనసుని వీళ్ళు ఎందుకు అర్థం చేసుకోరు" అని.

* * *

"మీరు డబ్బుకోసం నన్ను చేసుకున్నారని మీ వాళ్లంతా అనుకుంటున్నారు" అంది ఉత్తర ఆ రాత్రి దక్షిణామూర్తితో.

"అందరూ అదే అనుకుంటున్నారుగా! నువ్వేమనుకుంటున్నావు?"

"మన పేర్లు ఎదురెదురుకావచ్చు అభిప్రాయాలు మాత్రం కావుగా!"

"థ్యాంక్స్ ఉత్తరా!"

"నన్ను అందంగా లేకపోయినా పెళ్లి చేసుకోవడానికి కారణం మీనోట వినాలని ఉంది" అంది ఉత్తర అతని గుండెలపై తలవాలుస్తూ.

* * *

"వయసులో పుట్టేది ప్రేమకాదు ఆకర్షణ. అది తాత్కాలికం. ప్రేమ శాశ్వతం. ఆకర్షణల వలన జరిగే ప్రేమ వివాహాలు ఒకరి బలహీనతలు మరొకరికి తెలిసాకా పలచబడి ఆప్యాయతలు లోపిస్తున్నాయి. ఉదాహరణకి నా వెనక చాలామంది అమ్మాయిలు పడ్డారు. వాళ్లల్లో ఎవరిని చేసుకున్నా నా బలహీనతలు తెలిశాకా నన్ను తక్కువ చెయ్యడానికి ప్రయత్నం చేస్తారు. ఎందుకంటే వాళ్లల్లో ఆల్‌రెడీ ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ బలపడి ఉంటుంది కదా!

సో...ఇక సంసారంలో ఆనందం కంటే డామినేషన్ ఎక్కువ కనిపిస్తుంది. తమ తమ మనుగడల ఆరాటంలో పోరాటమే ఆయుధమవుతూ ఆప్యాయతానురాగాలు తగ్గిపోతాయి.

ఇక దెప్పిపొడుపులు, మనసులు చివుక్కుమనడాలు వగైరాలు మామూలైపోతాయి. అది తెలుసు కనుకనే నా వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవడం కోసం అందరికీ వంకలు పెట్టాను కాలేజీ లైఫ్‌లో. ఎందుకంటే కాలేజ్‌కెళ్ళేది చదువుకోసం. లైఫ్ పార్టనర్ వెదుకులాట కోసం కాదు"

"నిజమే మీరు వాళ్లని ముక్కుబాలేదు, పెదాలు బాలేదు అంటూ శారీరక లోపాలెత్తి అవమానించడం ఎందుకు? సున్నితంగా కాదనవచ్చుగా!"

"నేను మొదట్లో అలాగే ప్రయత్నిస్తే నేను చెప్పే వాస్తవాలతో ఏకీభవించకపోగా ప్రేమ అంటే తెలీని పిచ్చివాడిగా చూశారు. బాధ్యతారాహిత్యాన్నే లైఫ్ ఎంజాయ్‌మెంట్‌గా భావించే ఈతరాల్లో నాలాటివాళ్లకి ఇలాంటి పేరు రావడమే బెటర్! అందుకే ఎవరినైనా కన్విన్స్ చేయాలనే ఆలోచన మానుకున్నాను"

"అవునండి. బాయ్‌ఫ్రెండ్స్ అమ్మాయిలకి అవసరమనుకునే రోజులొచ్చేశాయి"

"రోజుల్ని విమర్శించడం, మన బలహీనతల్ని దాచిపెట్టుకోవడం ఎందుకులే. నన్ను డ్రీంబాయ్ అని కాలేజీలో పిలిచేవారు. నాతో స్నేహం చెయ్యాలని ప్రయత్నించే వారు.

నేనూ వయసులో ఉన్నవాడ్నే. అందానికి నేనూ దాసుడ్నేగా. కానీ బాధ్యత తెలిసిన వాడ్ని కూడా. అందుకే మాటలతోనే వాళ్లని దూరంగా ఉంచాను. నా చదువుని నా భవిష్యత్తుని రక్షించుకున్నాను"

"మరి అన్ని సంబంధాల్ని ఎందుకు చూశారు? ఎందుకు తిరస్కరించారు?"

"పూర్వం రాజకుమారులందర్నీ పిలిపించి అందులో ఒకడ్ని మాత్రమే వరించడం వాళ్లని అవమానించడం కాదా! అప్పటి సిస్టం అది. పెళ్లిచూపులు చూడడం ఇప్పటి సిస్టం.

నా గురించి నేను చూసుకుంటాను గానీ సిస్టమ్స్‌లోని లోపాలు నాకు అనవసరం. అన్నేసి సంబంధాలు చూడడం నాది తప్పయితే నాలాంటివాడికి పిల్లల్ని చూపించిన వాళ్లది తప్పేగా! నాకు కావలసిన అమ్మాయి దొరుకుతుందన్నది నా ఆశ. వాళ్ల కూతురు నచ్చుతుందన్నది వాళ్ల ఆశ. ఎవరి ఆశలు వాళ్లవి. ఇది జీవనపోరాటం, చదువు పోరాటం, ఉద్యోగ పోరాటం...ఇలా ఎన్నో పోరాటాలున్న జీవితంలో లైఫ్‌పార్ట్‌నర్ ఎన్నిక కూడా నేను పోరాటంగా భావించాను"

"మరి మీ పోరాటంలో విజయం సాధించారా?" అతని కళ్లల్లోకి చూస్తూ అడిగింది ఉత్తర.

"ఆఁ...నూరుశాతం"

"ఎలా...ఆ ఐదునిముషాలలో నా గురించి మీకేం తెలిసిందిట?"కొంటెగా నవ్విందామె.

"తెలిసింది కనుకనే పెళ్లాడానుగా!" అతనూ నవ్వాడు.

"ఎలా...?"

"ఎలాగంటే...కోటీశ్వరుడి కూతురివి. మా వాళ్లందరికీ నెగిటివ్ ఫీలింగ్స్ ఉన్నాయి నీపైన. వినయంగా నువ్వు కూర్చున్నతీరు, నడుస్తూ వచ్చిన పద్ధతి, మాట్లాడిన విధానం, కాఫీ అందించిన తీరు, నీ అలంకరణ అన్నీ గమనించాను"

"ఆహా....ఇంకా...?" ఆమె ఆసక్తిగా అడిగింది.

"నువ్వు బ్యూటీపార్లర్‌కి పోవని అర్థమైంది. నిరాడంబరంగా ఉంటావు. ఆర్భాటం ప్రదర్శించే తీరు కాదు నీది. డబ్బుకాని చదువుకానీ నీలో అహంకారం పెంచలేదు. నీ ప్రవర్తన నీకు అందం. నీ చదువు, నీ మాట నీకు ఆభరణాలు"

"అబ్బో..సర్టిఫికెట్స్ చాలు చాలు! పెళ్లిచూపులు పేరు చెప్పి ఎన్ని పరీక్షలు పెట్టారు నాకు? ఎక్కడ నేను భిన్నంగా కనిపించినా, ప్రవర్తించినా నా అప్లికేషన్ రిజెక్ట్ అయ్యేదేమో డాక్టర్!" అంది భయంగా.

ఆమె అభినయానికి నవ్వాడు.

"ఈ డాక్టరేట్ ఏమిటి మేడమ్?" అన్నాడు.

"పర్సనాలిటీ డెవలప్‌మెంట్ బుక్స్ జీర్ణించుకున్నారుగా. మెచ్చి డాక్టరేట్ ఇచ్చాను. చదివినవాళ్లకంటే, రాసినవాళ్లకంటే, దానిని ఉపయోగించుకున్న వాళ్ళే గ్రేట్!"

"థ్యాంక్యూ మేడమ్!" అంటూ ఆమెని మరింత హత్తుకున్నాడు.

"ఏ జంటా పెళ్లికి ముందు ఉన్న అందంతో శాశ్వతంగా జీవించలేరు. మరి సంసారాలు నిలబడడానికి మనిషికి మనసు ఇచ్చాడు దేవుడు. మనసుకి ప్రేమ తెలుసు.

ఒకరి బలహీనతల్ని మరొకరు అంగీకరించడమే ప్రేమ. అవి లేకనే ప్రేమలు, పెళ్లిళ్ళు ఫెయిలవుతాయి. మానసిక దౌర్బల్యం లేనివారికి మనసు అందం కనిపిస్తుంది. మనసు అందంగా ఉన్నప్పుడు శరీరం అందాలు ఇంకా ద్విగుణీకృతం అవుతాయి"

"మీరు ఓ పట్టాన అర్థంకారు"

"కాదు. నేను అర్థం అయ్యేలా ప్రవర్తించను కదా! ఎందుకంటే ఎవ్వరూ కూడా ఏ మనిషిని బహుముఖంగా పరిశీలించరు. ఏదో ఒక కోణంలోనే ఆలోచిస్తారు"

"ఇంతకీ నేను మీకు అందంగా కనిపిస్తున్నానా?"

"ఇంత విని అదేం ప్రశ్న? నీ తృప్తికోసం చెప్పనా. ఎవరికైనా తావలచింది రంభే. నాకైతే ఆ రంభ అందం తెలియదు, మనసు తెలీదు...ఈ రంభ మనసు తెలుసు, అందం తెలుసు"

ఆమె మరింతగా అతనికి చేరువయింది.

★

## ఆటవిడుపు

కొలంబియాలో ఒకతను సైకిల్‌మీద వెడుతూ దారిన పోతున్న ఒకామె పిరుదులమీద ఒక చరుపువేసి దొరికిపోయాడు. ఆ నేరానికి కోర్టువారు అతనికి నాలుగేళ్లపాటు హౌస్ అరెస్టు చేసారు. 'అబ్బ... అంత చిన్న తప్పుకి అంత పెద్ద శిక్షా?'అని కొందరు, 'ఇలాంటి కఠిన శిక్ష పడితేగానీ తుంటరి మొగాళ్ళు బుద్ధి తెచ్చుకోరు' అని మరికొందరు టీవీ ఛానల్స్‌లో తెగ వాదించుకుంటున్నారట.

## శతాయుష్కులు

ఇప్పుడు 30 ఏళ్ల వయసున్న వాళ్లెంతోమంది వందేళ్ళు బ్రతకడానికి ఇప్పుడెన్నో అవకాశాలున్నాయని నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం ప్రపంచంలో వందేళ్ల వయస్సున్నవాళ్ళు పదివేలమంది ఉన్నారుట. అదే 2074 నాటికి పన్నెండులక్షలమంది ఉంటారుట. మంచి వైద్య సదుపాయాలవల్ల, బలమైన ఆహారంవల్ల, రోగ నివారణోపాయాలవల్ల మనుష్యుల ఆయుష్షు పెరుగుతుందని వైద్య నిపుణులు అంటున్నారు.

## స్థూల శరీరాల ఐరోపా

ఇప్పుడు దొరికే ఆహార పదార్థాలవల్ల, డ్రింక్స్‌వల్ల ఐరోపా దేశాలలో సగానికిపైగా జనం స్థూలకాయులుగా తయారవుతున్నారనీ, అదేమంత ఆరోగ్యకరమైనది కాదని ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ వాళ్ళు అంటున్నారు.

-తటవర్తి

